
ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, బుధవారం 17 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :21 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna





రాష్ట్రపతి భవన్‌లో

# 'పరం వీర్ దీర్ఘ' ప్రారంభం

దేశ రక్షణలో అమరులైన వీరుల త్యాగాలకు ఘన నివాళి

- 21 పరమవీర చక్ర విజేతల చిత్రాలతో గ్యాలరీ- ఉన్నత సైనికాధికారులు, ప్రముఖులు హాజరు

న్యూఢిల్లీ, డిసెంబర్,16 తరంగాలు: విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో 'పరం వీర్ దీర్ఘ' అనే ప్రత్యేక గ్యాలరీని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ గ్యాలరీలో దేశ అత్యున్నత సైనిక పురస్కారమైన పరమవీర చక్రను పొందిన 21 మంది వీరుల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. దేశ రక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి, అజేయమైన ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఈ జాతీయ వీరుల గాథలను ప్రజలకు పరిచయం చేయడమే ఈ దీర్ఘ ఉద్దేశమని అధికారులు తెలిపారు. సందర్శకులు ఈ గ్యాలరీ ద్వారా భారత సైనికుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని లోతుగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పరం వీర్ దీర్ఘ ప్రారంభోత్సవం ద్వారా దేశ సాయుధ దళాల గౌరవం, పరాక్రమం, త్యాగాన్ని గుర్తు చేసే వేదిక మరింత బలపడిందని వక్తలు అభిప్రాయపడ్డారు. యువతలో దేశభక్తి, సైనికుల పట్ల గౌరవం పెంపొందించడంలో ఈ గ్యాలరీ కీలక

వివరాలు2లో..

హైదరాబాద్‌కు ఐఐఎం

# మంజూరు చేయాలి

▶▶ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి ▶▶ పార్లమెంట్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రితో సీఎం భేటీ ▶▶ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 200 ఎకరాల భూమి సిద్ధం ▶▶ కేంద్రీయ, నవోదయ విద్యాలయాల మంజూరుపై కూడా విజ్ఞప్తి

▶▶ విద్యకు రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

▶▶ ఆ రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించండి

▶▶ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్,16 తరంగాలు: : తెలంగాణ విద్యాభివృద్ధికి సహక రించాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవం త్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కేంద్ర మంత్రులను పార్లమెం ట్‌లోని వారి చాంబర్లలో వేర్వేరుగా కలిసి పలు విజ్ఞప్తులు చేశారురాష్ట్రంలోని 104 అసెంబ్లీ నియోజక వర్గా ల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ( వైఐఐఆర్ఎస్) స్కూళ ప్రాధాన్యతను కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు తెలియజేశారు. 5 నుంచి 12 తరగతుల వరకు ఒక్కో స్కూల్‌లో 2,600 మంది విద్యార్థులు ఉం టారని, మొత్తంగా 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు నా ణ్యమైన విద్యాబోధన లభిస్తుందని వివరించారు.. విద్యాభివృద్ధికి రూ.30 వేల కోట్లు.. అత్యాధునిక వసతులు, లేబోరేటరీలు, స్టేడియాలతో నిర్మించే 105 యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయం అవుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలు, ఇతర ఉన్న విద్యా సంస్థల్లో అధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీతారామన్‌కు వివరించారు. మొ త్తంగా రాష్ట్రంలో రూ.30 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు సీఎం తెలిపారు.వీటికి నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీసీ) ఏర్పాటు చేయదల్చామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం(ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ) పరిమి తి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్య యాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని కోరారు. తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూళ్ల ఏర్పాటు, విద్యారంగం అభివృద్ధిపై సీ ఎం రేవంత్‌రెడ్డి చూపుతున్న చొరవను కేంద్ర

వివరాలు2లో..



జోర్డాన్ పర్యటన

# విజయవంతం

- భారత్-జోర్డాన్ సంబంధాలకు కొత్త ఊపిరి
- పలు కీలక రంగాల్లో భాగస్వామ్యం బలోపేతం
- అభివృద్ధి, సాంకేతిక సహకారంపై ఫలప్రదమైన చర్చలు
- రాజ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపిన నేత

2లో..

ఎన్నికల్లో కాంగ్రెస్

# అద్భుత విజయం



గ్రామస్థాయి కార్యకర్తల అంకితభావానికి అభినందనలు

ఇందిరమ్మ ప్రజా పాలనతో సంక్షేమం ప్రజల్లోకిమధిర నియోజకవర్గంలో 90కి పైగా సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం

మధిర, డిసెంబర్,16 తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన అద్భుత విజ యాలు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచుకున్న విశ్వాసానికి నిదర్శనమని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్రామస్థాయి కార్యకర్తల అంకితభావం, పోరాట పటిమ అభినందనీయమని పేర్కొంటూ వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనను మరింత బలోపేతం చేస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ఆదరణతో విస్తృతంగా చేరువ అవుతు న్నాయని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాబోయే దశాబ్దాల్లో విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలు, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి సాధించేలా 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా స్పష్టమైన దిశను నిర్దేశించామని తెలిపారు. ఈ విజన్‌ను ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తామని చెప్పారు. రెండు విడతల ఎన్నికల్లో మధిర నియోజ కవర్గంలో 90కి పైగా సర్పంచ్ స్థానాలను కాం గ్రెస్ అభ్యర్థులు గెలుచుకోవడం చారిత్రాత్మక ఘట్టమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ విజయం గ్రామీణ ప్రజల ఆశయాలను ప్రతిబింబి స్తోందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను సద్వినియోగం

వివరాలు2లో..

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, ఎల్పీ సమావేశాలు

# 21కి వాయిదా

- పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తేదీ మార్పు
- కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో సమావేశం
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హాజరు



2లో..

# కాంగ్రెస్‌ది అధికార మదం

పంచాయతీల నిధులు ఎమ్మెల్యేల దయ కాదు కేటీఆర్ ఫైర్

- సర్పంచుల హక్కులు రాజ్యాంగబద్ధం
- ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ నిధులు ఎవరి సొత్తు కాదు
- కాంగ్రెస్ వైఫల్యాలపై తెలంగాణ భవన్ వేదికగా విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్,16 తరంగాలు: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడొద్దని, పంచాతీల నిధులు, ఇందిరమ్మ ఇండ్లు మీ అబ్బ సొత్తు కాదని తీవ్ర వ్యాఖ్యలు చేశారుమంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనం గా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రసంగించారు. 'కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే చంపేస్తా అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు.ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు



చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు.. ఇందిరమ్మ ఇళ్లు

వివరాలు2లో..

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో

# చారిత్రక మైలురాయి

- భోగాపురం సమీపంలో జీఎంఆర్‌మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ
- ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే ఏవియేషన్ విద్యా కేంద్రం
- సివిల్ ఏవియేషన్‌లో 25 శాతం తెలుగు వర్క్‌ఫోర్స్ లక్ష్యం
- క్లస్టర్ విధానంతో 20 లక్షల ఉద్యోగాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం



2లో..

# హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలి

మొదటి పేజి తరువాయి

మంత్రి నిర్మలాసీతారామన్ ప్రశంసించా రు. వైఐఆర్ మోడల్ బాగుందని, ఎస్‌పీసీకి సంబంధించిన వివరాలను అందజే యాలని సూచించారు. జిల్లాల సంఖ్యకు అనుగుణంగా. .తెలం గాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మం జూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అం దించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందన్నారు. పలు జిల్లాల్లో వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, వసతులు కల్పిస్తామన్నారు. ఆయా కేంద్రమంత్రుల భేటీలో సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి , అనిల్‌కుమార్, ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు. ఐఐఎం ఏర్పాటుకు వసతులు కల్పిస్తాహైదరాబాద్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) మంజూ రు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాం తంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారుఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరా బాద్ ప్రాంగణంలో గుర్తించామని తెలిపారు. ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూ రు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.సాగించేందుకు వీలుగా హైదరా బాద్‌కు ఎయిర్, రైల్, రోడ్డు తదితర రవాణా సౌకర్యం ఉందన్నారు. అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజే సిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని సీఎం తెలిపారు.

## రాష్ట్రపతి భవన్‌లో 'పరం వీర్ దీర్ఘ' ప్రారంభం

మొదటి పేజి తరువాయి

పాత్ర పోషిస్తుందని తెలిపారు. విజయ్ దివస్ వంటి విశిష్ట రోజున ఈ దీర్ఘను ప్రారంభించడం భారత సైనిక చరిత్రకు మరింత ప్రాధాన్యతనిచ్చిన చర్యగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఘన నివాళులు అర్పించామని, వారి ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. పరమవీర చక్ర విజేతల త్యాగాలు, ధైర్యసాహసాలు భారతదేశ ఐక్యత, స్వేచ్ఛకు పునాది అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది

## ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత విజయం

మొదటి పేజి తరువాయి

చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

ప్రతి గ్రామంలోని సర్పంచ్‌లు రాగద్వేషాలకు అతీతంగా, పారదర్శకతతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ప్రజలతో మమకారంతో పనిచేయడం ద్వారానే అంతరాలు లేని సమ సమాజం సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయితీ పాలకవర్గాల సభ్యులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, ఎల్పీ సమావేశాలు 21కి వాయిదా: హరీష్ రావు

హైదరాబాద్, డిసెంబర్,16 తరంగాలు:

బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీన నిర్వహించాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు బీఆర్ఎస్ ఎల్పీ సమావేశాలను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్టీ శ్రేణులకు విస్తృత స్థాయి హాజరు ఉండేలా ఈ నిర్ణయం తీసు కున్నామని ఆయన వెల్లడించారుఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా రాష్ట్రస్థాయి సమావేశాల్లో పాల్గొనేందుకు వీలుగా తేదీ మార్పు చేశామని హరీష్ రావు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని, అందుకే సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆయన వివరించారకేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు పాల్గొంటారని హరీష్ రావు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట వ్యూహాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరగనున్నాయని అన్నారురాష్ట్ర రాజకీయ పరిణామాలపై సమీ క్షతో పాటు రాబోయే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు హరీష్ రావు స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## ప్రజలకు క్షమాపణలు చెప్పిన ఢిల్లీ మంత్రి.. కాలుష్యం తగ్గిస్తామని హామీ



ఢిల్లీ,డిసెంబర్,16 తరంగాలు:

దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. కాలుష్యంతో పాటు దట్టమైన పొగమంచు నగరాన్ని కమ్మే యడంతో సాధారణ జీవనం అస్తవ్యస్తమైంది. రహదారులు కని పించని పరిస్థితి నెలకొనగా, ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిలో శ్వాసకోశ సమస్యలు గణనీయంగా పెరిగినట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆస్పత్రుల్లో శ్వాస సంబంధిత చికిత్సల కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ%-%ఎన్‌సీఆర్ పరిధిలో ఇప్పటికే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4ను అమలులోకి తీసుకొచ్చారు. నిర్మాణ పనులపై ఆంక్షలు, డీజిల్ వా హనాల వినియోగంపై నియంత్రణ, పాఠశాలలకు మార్గద ర్శకాలు వంటి పలు చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్యాన్ని ఒక్కసారిగా తగ్గించడం సాధ్యం కాదన్న వాస్తవాన్ని ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ క్రమంలో ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా ప్రజల ముందుకు వచ్చి స్పందించారు. తొమ్మిది నుంచి పది నెలల వ్యవధిలో కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించడం ఏ ప్రభుత్వానికైనా అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంలో ప్రజలకు నష్టం కలిగినందుకు క్షమాపణలు తెలిపారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే గాలి నాణ్యతను మెరుగుపర్చేందుకు నిరంతరంగా పనిచే స్తామని, రోజువారీ ఏక్యూఐ తగ్గించడమే లక్ష్యంగా చర్యలు చేపడ తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా వాహనాల వల్ల కలిగే కాలు ష్యాన్ని నియంత్రించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డిసెంబర్ 18 నుంచి పీయూసీ సర్టిఫికెట్ లేకుండా ఏ వాహనానికీ పెట్రోల్, డీజిల్ ఇవ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు పీయూసీ చేయించుకునేందుకు రెండు రోజులు మాత్రమే సమయం ఇచ్చారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వాహ నాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అంతేకాదు, ఢిల్లీ వెలుపల నుంచి వచ్చే బీఎస్-6 ప్రమాణాల కంటే తక్కువ వాహనాలపై నిషేధం తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ చర్యలతో అయినా రాజధానిలో కాలుష్య స్థాయి క్రమంగా తగ్గుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్‌ది అధికార మదం

మొదటి పేజి తరువాయి

ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి వారి అబ్బ సొత్తు కాదు.. మీ అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామసభలకు, సర్పంచులకే ఉంటుం దన్నారఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్‌లో పెట్టండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఏమ్మెల్యేలకే నిధులు దిక్కులేఖ ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచులకు ఏం ఇస్తారని కెటిఅర్ ఏద్దేవా చేశారు. రేండు సంవత్సరాల్లో ఒక్క రూపాయికూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఏలా గ్రామాలు నిధులు ఇస్తారన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడంలేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కెటిఅర్ హెచ్చరించారుకేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలని, మీ హక్కుల కోసం కొట్లాడండి, బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకోక ప్రత్యేక లిగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానికి ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.పల్లెలు సంక్షోభంలో.'కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాదలుపడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?' అని ఎద్దేవా చేశారుమళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే..సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు.ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం జడ్పీటీసీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కేసు నమోదు చేయాలి.కామారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచు అభ్యర్థి బాలరాజు కుటుంబంపై కాంగ్రెస్ నేతలు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారని, హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన గంజి భారతిని కేటీఆర్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ హైదరాబా ద్‌లోని యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. దాడి వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారుకుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై కామారెడ్డి ఎస్పీకి ఫోన్ చేసి మాట్లాడినట్లు చెప్పారు. బాధ్యులపై పోలీసులు కేసు నమోదు చేయడంలేదని, పోలీసులకు జీతాలు ప్రజల సొమ్ము నుంచి చెల్లిస్తున్నారని, కాంగ్రెస్ నేతలు ఇవ్వడంలేదన్నారు. పోలీసుల తీరు మార్చుకోకపోతే తాము తిరగబడటం ఖాయమని, శాంతి భద్రతల సమస్య రాకుండా పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని కేటీఆర్ కోరారు.

## ఉపాధి హామీ పథకానికి పేరు మార్పుపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

- మహాత్మాగాంధీ పేరును తొలగించడం దేశద్రోహ చర్యగా అభివర్ణన
- గాంధీజీ ఆశయాలను తుడిచిపెట్టే ప్రయత్నమని ఆరోపణ
- పార్లమెంట్‌లో బిల్లును వ్యతిరేకించాలని ఎంపీలకు పిలుపు



న్యూఢిల్లీ,ఢిల్లీ,డిసెంబర్,16 తరంగాలు:

జాతీయ ఉపాధి హామీ పథకం )కు మహాత్మాగాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఉపాధి హామీ పథకం నుంచి జాతిపిత పేరును తొలగించడం దేశ చరిత్రను, స్వాతంత్ర్య ఉద్యమ విలువలను తృణీకరించినట్లేనని ఆమె వ్యాఖ్యానించారు. ఇది మహాత్మాగాంధీ ఆశయాలపై మరోసారి దాడి చేసినట్లుగా ఉందని ఆరోపించారు.వైఎస్ షర్మిల మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ స్వావలంబన, శ్రమకు గౌరవం అనే గాంధీజీ సిద్ధాంతాల ప్రతిరూపమని గుర్తు చేశారు. అలాంటి పథకానికి కొత్తగా పేరు మార్చే ప్రయత్నం ద్వారా గాంధీజీ బోధనలను పక్కన పెట్టే కుట్ర జరుగుతోందని ఆమె విమర్శించారు. పథకానికి "రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్" అనే పేరు పెట్టాలని చూడటం ద్వారా గాంధీజీ పేరును కావాలని మరిచిపోయేలా చేస్తున్నారని ఆరోపించారు. 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచడం వంటి విధాన మార్పులకు పేరు మార్పు అవసరం లేదని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడం వల్ల ప్రభుత్వానికి ఏం లాభమని, దీనివల్ల ప్రజలకు ఏ ప్రయోజనం కలుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధానుల పేర్ల పట్ల బీజేపీ ప్రభుత్వం చూపుతున్న వైఖరిపై కూడా ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకానికి పేరు మార్చే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను దేశవ్యాప్తంగా తిప్పికొట్టాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై వచ్చే ఏ బిల్లునైనా రాష్ట్ర ఎంపీలు వ్యతిరేకించాలని ఆమె కోరారు. గాంధీజీ పేరు, ఆయన ఆశయాలు దేశానికి మార్గదర్శకమని, వాటిని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# జోర్డాన్ పర్యటన విజయవంతం

అమ్మాన్, డిసెంబర్,16 తరంగాలు:

జోర్డాన్‌కు చేసిన తన పర్యటన అత్యంత ఫలప్రదంగా ముగిసిందని భారత నేత తెలిపారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా రెండో వంతు జోర్డాన్ ప్రజలు భారత్‌కు అందించిన స్నేహభావం, ఆతి థ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య ఉన్న స్నేహబంధాలు మరింత బలపడ్డాయని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో పునరుత్పాదక ఇంధనం, నీటి నిర్వహణ, డిజిటల్ మార్పు, సాంస్కృతిక మార్పిడులు, వారసత్వ పరిరక్షణ వంటి కీలక రంగాల్లో భారత్%-%జోర్డాన్ భాగస్వామ్యం మరింత పటిష్టమైందని వెల్లడించారు. ఈ ఒప్పందాలు, అవగాహనలు రెండు దేశాల పౌరులకు అభివృద్ధి, సంక్షేమానికి కొత్త మార్గాలు తెరవనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ రంగాల్లో పరస్పర సహకారం ద్వారా సాంకేతిక పురోగతి, ఆర్థిక విస్తరణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా నీటి వనరుల నిర్వహణ, స్వచ్ఛ శక్తి వినియోగంలో జోర్డాన్ అనుభవం భారత్‌కు ఉపయోగపడుతుందని, అదే విధంగా డిజిటల్ రంగంలో భారత్ సాధించిన ప్రగతి జోర్డాన్‌కు మేలు చేస్తుందని తెలిపారు. జోర్డాన్ నుంచి తిరుగు ప్రయాణ సమయంలో విమానాశ్రయానికి వచ్చి వీడ్కోలు పలికిన క్రౌన్ ప్రిన్స్ అల్-హుస్సేన్ బిన్ అబ్దుల్లా రెండో వంతుకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత లోతుగా తీసుకెళ్లిందని, భవిష్యత్తులో భారత్%-%జోర్డాన్ సంబంధాలు కొత్త ఎత్తులకు చేరుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు

## దాడిలో గాయపడిన బాలరాజు దంపతులను పరామర్శించిన కేటీఆర్



ఢిల్లీ,డిసెంబర్,16 తరంగాలు:

ఎల్లారెడ్డి నియోజకవర్గం సోమార్‌పేట్ గ్రామానికి చెందిన బిట్ల బాలరాజు, ఆయన భార్య గంజి భారతి ఇటీవల జరిగిన రాజకీయ ఘర్షణలో గాయాలపాలై యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బాలరాజు దంపతులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారుఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌తో కలిసి ఆస్పత్రికి వెళ్లిన కేటీఆర్, బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. బాలరాజు, భారతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఘటనలు రాజకీయ వాతావరణాన్ని దెబ్బతీస్తాయని ఆయన వ్యాఖ్యానించారుబాధితుల చికిత్సకు సంబంధించిన వైద్య ఖర్చులను పార్టీ పూర్తిగా భరిస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. న్యాయపరంగా, వ్యక్తిగతంగా బీఆర్ఎస్ వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారుప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని, రాజకీయ భేదాభిప్రాయాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తల భద్రతకు పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని, బాధిత కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉంటామని ఆయన మరోసారి వెల్లడించారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చారిత్రక మైలురాయి: నారా లోకేశ్

విశాఖపట్నం, డిసెంబర్,16 తరంగాలు:

ఆంధ్రప్రదేశ్‌లో మరో చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్%-%మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలో పనిచేసే వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం మంది తెలుగువారే ఉండాలన్న దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం మంత్రి లోకేశ్ సమక్షంలో కుదిరింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, గత 18 నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరంగా ఒక ప్రత్యేకమైన మార్పు కనిపిస్తోందని, ఆ 'మ్యాజిక్' ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. తమ దగ్గర అనుభవం, యువత కలయికే ఆ విజయానికి కారణమని చెప్పారు. అనుభవజ్ఞులు మార్గనిర్దేశం చేస్తుంటే, యువ నాయకులు వేగంగా ముందుకు దూసుకుపోతున్నారని పేర్కొంటూ, "మేం చరిత్ర సృష్టిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. విభజనతో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన మంత్రి లోకేశ్, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, ఎన్నో అడ్డంకులను అధిగమించి ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శంషాబాద్ విమానాశ్రయ నిర్మాణ సమయంలో ఎదురైన విమర్శలను గుర్తు చేస్తూ, దూరదృష్టి ఉన్న నాయకత్వం వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయిందని చెప్పారు. ఆ విమానాశ్రయం తెలంగాణ రాష్ట్ర జీడీపీలో గణనీయమైన వాటా అందిస్తోందని తెలిపారు. విజన్ ఉన్న నాయకులను విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడం గొప్ప మనసుకు నిదర్శనమని లోకేశ్ ప్రశంసించారు. ప్రపంచ స్థాయి ఏవియేషన్ సంస్థ వస్తే భూమిని ఉచితంగా ఇస్తామని ముందుకు వచ్చిన తీరు అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం, అభివృద్ధి వికేంద్రీకరణ' విధానంతో ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. చైనా తరహా క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్ల ద్వారా పరిశ్రమలు%-%విద్యను అనుసంధానించి రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

## ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ అరికట్టాలి




హనుమకొండ, డిసెంబర్,16 తరంగాలు:

: ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య ఖర్చు పై నియంత్రణ కొరవడిందని, వైద్యం పేరుతో అడ్డూ అదుపూ లేకుండా దోపిడీ కొనసాగుతున్నదని సీపీఐ నాయకులు తెలిపారు. సోమవారం హనుమ కొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి క ర్రె లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, నాయకులు అలువాల రాజు, దొమ్మాటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో హనుమకొండ పట్టణం వైద్యానికి ఒక హబ్ గా మారిందని, ప్రతి ఏటా ఇక్కడి ప్రజలు వెయ్యి కోట్లకు పైగా వైద్యానికి ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యం సరిగా అందక పేదలు ప్రైవేటు వైద్యం కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారని, ఆరోగ్య శ్రీ కింద చేస్తున్న వైద్యానికి కూడా అదనపు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కో జబ్బుకు ఒక్కో ఆసుపత్రులో ఒక్కో రేటు వసూలు చేస్తున్నారని, ఐసీయూ బెడ్ చా ర్జీలలో కూడా తీవ్ర వ్యత్యాసం ఉందన్నారుప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీని అరికట్టాల్సినజిల్లా అధికార యంత్రాంగం, ప్రైవేటు ఆసుపత్రల యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లాయన్నారు. రోగ నిర్ధారణ కేంద్రాలైన ప్రైవేటు ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయని, అనుమతి లేని కేంద్రాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. అనేక ఆ సుపత్రులలో పార్కింగ్ సౌకర్యం, ఇతర అనుమతులు కూడా లేవని, తనిఖీలు జరగవని, ఆసుపత్రులలో రాసిన మందులు బయట దొరకవని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చుపై హేతుబద్ధీకరణ లేకుండా పోయిందని, ఏ రోగానికి ఎంత ఖర్చు అవుతుందో స్పష్టత లోపించిందని అన్నారుఇటీవల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో టాగూర్ సినిమాలో మాదిరిగా చనిపోయిన వ్యక్తికి వైద్యం అందించి లక్షల రూపాయల డబ్బును గుంజారని, దీనిపై నిలదీసిన వారిని బెదిరింపులకు గురి చేశారని, ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచుగా జరుగుతున్నా ప్రభుత్వ యం త్రాంగం చర్యలు తీసుకోవటం లేదన్నారు. తాము ఇటీవల కాలంలో సీపీఐ ప్రతినిధి బృందంగా ప్రైవేటు ఆసుపత్రులపై సర్వే నిర్వహించామని, దానిలో విస్తుపోయే నిజాలు వెలుగులోనికి వచ్చాయన్నారు.ప్రైవేటు ఆసుపత్రులు చేస్తున్న దోపిడీపై తాము జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. రానున్న రోజులలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను, సామాజిక సంఘాలను కలుపుకుని దీనిపై ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ భవన్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు


హనుమకొండ, డిసెంబర్,16 తరంగాలు:

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశం చీలిపోయే పరిస్థితుల్లో,562 సంస్థానాలను ఒకే భారతదేశంగా ఏకం చేసిన మహానేత సర్దార్ పటేల్.దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చూపిన దృఢ సంకల్పం ఈ రోజుకీ మనకు మార్గదర్శకం అన్నారుదేశం ముందు వ్యక్తి తర్వాత అనే సిద్ధాంతంతో జాతి నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.నిర్ణయాలలో దృఢత్వం, పాలనలో క్రమశిక్షణ, దేశంపై అపారమైన ప్రేమ ఇవి సర్దార్ పటేల్ వ్యక్తిత్వానికి చిరస్థాయిగా నిలిచిన లక్షణాలనీ,పార్టీలకు, ప్రాంతాలకు, మతాలకు అతీతంగా దేశం ముందుకు సాగాలంటే అందరం కలసి నడవాలన్నారు.ఈ ,ప్రజా సేవ, దేశ నిర్మాణం, ఐక్యత కోసంమన వంతు బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వీ శ్రీనివాస్ రావు,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,కార్పొరేటర్ జక్కుల రవీందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, గాండ్ల స్రవంతి, ఝాన్సీ, బ్లాక్ అధ్యక్షులు సంపత్,రాజు మరియు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనియా గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సమర్పణ- రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై విస్తృత చర్చ**

**- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విశేషాల వివరాలు- ప్రజా ప్రభుత్వ పనితీరుపై అభినందనలు**



న్యూఢిల్లీ, డిసెంబర్,16 తరంగాలు:

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెం టరీ పార్టీ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ఆమెకు అందజేశారు. రాష్ట్రాన్ని దీర్ఘకాలిక అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా రూపొందించిన ప్రణాళికలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' విశేషాలను ముఖ్యమంత్రి సోనియా గాంధీకి వివరించారు. సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక విస్తరణ, ఉ పాధి సృష్టి అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ఆర్థిక వృద్ధికి కీలక మైలురాయిగా నిలిచిందని వివరించారు.అలాగే గత రెండేళ్లుగా ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభి వృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రభుత్వం పెట్టిన దృష్టిని ఆమెకు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ విధానాలు గ్రామీ ణ%-%పట్టణ సమతుల్య అభివృద్ధికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి దూరదృష్టిని సోనియా గాంధీ అభినం దించారు. 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు

# ఉపాధి హామీ పథకంపై కేంద్ర కుట్రకు నిరసన

**- రేపు జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ ఆందోళనలు**
**- గ్రామీణ ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత**
**- గాంధీ పేరును తొలగించాలనే ప్రయత్నాలపై పోరాటం**
**- 17, 28 తేదీల్లో పెద్దఎత్తున కార్యక్రమాలకు పిలుపు**
**- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



హైదరాబాద్, డిసెంబర్,16 తరంగాలు:

జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఏఐసీసీ పిలుపు మేరకు రేపు 17వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకం ప్రాధాన్యతను, దాని వెనుక ఉన్న కాంగ్రెస్ ఆలోచనలను గ్రామీణ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకం జాతీయ ఉపాధి హామీ అని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు భరోసాగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకునేందుకు, రాష్ట్రాలపై భారం మోపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారుఈ నేపథ్యంలో రేపు 17న జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని టీపీసీసీ సూచించింది. ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఉపాధి హామీ పథకం విలువను వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు ఆదేశించారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంగా చూడాలన్నారుఅదేవిధంగా జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 28న గ్రామాలు, మండలాల స్థాయిలో కూడా గాంధీ చిత్రపటాలతో కార్యక్రమాలు చేపట్టాలని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, పనికి ఇచ్చే గౌరవాన్ని ప్రజల్లో బలంగా ప్రకటించాలని ఆయన సూచించారు. 17వ తేదీతో పాటు 28వ తేదీన జరగనున్న ఈ నిరసన కార్యక్రమాలను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పకుండా పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షులు పిలుపునిచ్చారు

## కల్పలత సూపర్ బజార్ తనిఖీలో బయటపడిన కుంభకోణం

హనుమకొండ, డిసెంబర్,16 తరంగాలు:

:హనుమకొండ జిల్లా ది కోపరేటివ్ స్టోర్ లిమిటెడ్ పరిధిలోని కల్పలత సూపర్ బజార్ లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కల్పలత సూపర్ బజార్ కార్యాల యాన్ని ఆయన ఆకస్మితిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి చే రుకున్న సమయంలో సిబ్బంది లేకపోవడం తో తీవ్ర అసహనం వ్యక్తం చేశారురిజిస్టర్ లో ఏడుగురు సిబ్బంది ఉన్నట్లు నమోదు చే సి, కేవలం ముగ్గురు మాత్రమే హాజరవడం, వారిలో ఇద్దరే విధుల్లో ఉండటంపై ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. జమ ఖర్చు వివరాలు రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఆయన క్షుణ్ణంగా ప రిశీలించారు. తనిఖీల్లో పలు అవకతవకలు వెలుగులోకి వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. సభ్యత నమోదులో ఆర్థిక అవకతవకలు జరిగాయని, సభ్యత్వ రుసుము వినియోగానికి సంబంధించి సరైన ఆధారాలు లేవని పేర్కొన్నారుపాలకమండలి సభ్యులు గత మూ డేళ్లుగా సొంత అవసరాలకు డీజిల్, పెట్రోల్ వినియోగించు కున్నారని, ఎలాంటి అనుమతి లేకపోవడమే కాకుండా బిల్లులు కూడా చెల్లించలేదని వెల్లడించారు. కోపరేటివ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులో పది మంది సిబ్బంది పేర్లతో నెలకు పదివేల చొప్పున జీతాలు తీసుకుంటున్నారని, అయి తే రిజిస్టర్లో వారి సంతకాలు లేవని తెలిపా రుబినామీ పేర్లతో చెల్లించినట్లు స్పష్టం అవుతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. అవకతవకలపై వెంటనే సంబంధిత రికార్డులను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా సూచించారు. అనంతరం డిఆర్ఓ కార్యాలయాన్ని చేరుకొని రికార్డులను పరిశీలించా రు. కల్పలత సూపర్ బజార్ కమిటీని తక్షణమే రద్దుచేసి సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్, డిఆర్ఓ లకు ఎమ్మెల్యే సూచించారు.తనిఖీల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా రోజులుగా కల్పలత సూపర్ బజార్లో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, అయితే తప్పు చేసిన వారిపై మాత్రం కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# బాండీ బీచ్ ఉగ్రదాడికి హైదరాబాద్ లింకులు

**- ప్రధాన నిందితుడు హైదరాబాద్ వాసేనని డీజీపీ కార్యాలయం వెల్లడి**
**- సిడ్నీలో 15 మంది మృతి చెందిన ఉగ్రదాడి కలకలం**
**- 27 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ అక్రమ్ పాత్ర**
**- అంతర్జాతీయ సంస్థలతో కలిసి లోతైన దర్యాప్తు**

హైదరాబాద్, డిసెంబర్,16 తరంగాలు:

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన బాండీ బీచ్ ఉగ్రదాడికి హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఈ దాడిలో ప్రధాన నిందితుడిగా గుర్తించిన సాజిద్ అక్రమ్ (50) హైదరాబాద్‌కు చెందిన వ్యక్తేనని తెలంగాణ డీజీపీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. దాదాపు 27 సంవత్సరాల క్రితం ఉన్నత విద్య కోసం ఆస్ట్రేలియాకు వెళ్లిన సాజిద్ అక్రమ్, అక్కడే తీవ్రవాద భావజాలానికి లోనై ఈ ఘాతుకానికి పాల్పడినట్టు అధికారులు భావిస్తున్నారు.ఇటీవల సిడ్నీలోని ప్రఖ్యాత బాండీ బీచ్‌లో యూదులు హనుక్కా ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ దాడి జరిగింది. సాజిద్ అక్రమ్ తన కుమారుడు నవీద్ అక్రమ్ (24)తో కలిసి విచక్షణారహితంగా కాల్పులకు దిగడంతో 15 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పుల్లో సాజిద్ అక్రమ్ హతమవగా, అతని కుమారుడు నవీద్‌ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ దాడి ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ప్రభావంతో జరిగిన ఉగ్రవాద చర్యగా ఆస్ట్రేలియా అధికారులు అనుమానిస్తున్నారు.తెలంగాణ డీజీపీ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం, సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌లో బీకామ్ పూర్తి చేశాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియా వెళ్లిన అతను అక్కడే యూరప్‌కు చెందిన వెనెరా గ్రోసో అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరూ ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. ఆస్ట్రేలియాలో స్థిరపడినప్పటికీ, సాజిద్ అక్రమ్ ఇప్పటికీ హైదరాబాద్ నుంచి జారీ చేసిన భారత పాస్‌పోర్టునే ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు.ఆస్ట్రేలియాకు వెళ్లిన తర్వాత కుటుంబ, ఆస్తి వ్యవహారాల నిమిత్తం సాజిద్ అక్రమ్ ఆరుసార్లు భారత్‌కు వచ్చినట్టు డీజీపీ కార్యాలయం వెల్లడించింది. అయితే, హైదరాబాద్‌లో అతనిపై ఎలాంటి నేర చరిత్ర లేదని స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు కూడా అతనికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు లేవని చెబుతున్నారని పేర్కొంది. ఈ ఘటనను ఆస్ట్రేలియా ప్రభుత్వం యూదు వ్యతిరేక ఉగ్రవాద చర్యగా పరిగణిస్తుండగా, అంతర్జాతీయ దర్యాప్తు సంస్థల సహకారంతో ఈ దాడి వెనుక ఉన్న పూర్తి వివరాలను వెలికితీయడానికి విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఒకప్పుడు హైదరాబాద్‌లో చదువుకున్న వ్యక్తి అంతర్జాతీయ ఉగ్రవాదిగా మారడంపై అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు

## అమ్మో.. ఎంత ప్రమాదకరమో!

భీమదేవరపల్లి,✓, డిసెంబర్,16 తరంగాలు:

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తారు రోడ్డు అనుకునే పెద్ద ఎత్తున గండ్లు పడడంతో రహదారి పలుచోట్ల పూర్తిగా ప్రమాదకరంగా మారింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో కొత్త కొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా జనవరి మాసం రెండవ వారంలో జరుగుతాయి.కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు పది లక్షలకు పైగా భక్తులు విచ్చేసి వీరభద్ర స్వామి వారిని దర్శించుకుంటారు. వీరభద్రుని దర్శించేందుకు భక్తులు వేలాది గా వివిధ వాహనాల్లో వస్తుంటారు. దర్శనానికి వచ్చే భక్తులు ఏ మాత్రం అదమర్చి వాహనాన్ని నడిపితే తారు రోడ్డు పక్కనే గండ్లు పడిన చోట పడే అవకాశాలు ఉన్నాయి. జాతరకు దాదాపుగా వేల సంఖ్యలో వివిధ డిపోలో చేరిన ఆర్టీసీ బస్సులు వస్తుంటాయిఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు ఆనుకొని ఉన్న గుంతలు పూడ్చకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

# వర్షాకాల నిర్వహణలో హైడ్రా విజయం

**మెట్ టీమ్‌లను అభినందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

**భారీ వర్షాలకూ వరదలులేని నగరం**

**హైడ్రాతో పని చేయడం కొత్త అనుభవం: కాంట్రాక్టర్లు**

**క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించాయి**

హైదరాబాద్, డిసెంబర్,16 తరంగాలు:

ఈ ఏడాది వర్షాకాలంలో హైదరాబాద్ నగరంలో వరదలు లేకుండా సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమైందని, అందుకు హైడ్రా, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు, స్టాటిక్ టీమ్‌లు సమన్వయంతో చేసిన కృషే కారణమని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో హైడ్రాతో కలిసి పనిచేసిన మెట్ మరియు స్టాటిక్ టీమ్‌ల కాంట్రాక్టర్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ, ప్రతీ ఏడాది చేసే పనులే అయినా ఈసారి చేసిన పని ప్రత్యేకమైన సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఒకే రోజులో 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదైనప్పటికీ నగరంలో ఎక్కడా కాలనీలు, బస్తీలు నీట మునగలేదని చెప్పారు. ఎక్కడైనా నీరు నిలిచినా, అది వెంటనే తొలగిపోవడం సమన్వయపూర్వక పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, అధికారుల పర్యవేక్షణ, సమస్య తలెత్తగానే పరిష్కారం చూపిన తీరు తమ పనిని మరింత సులభం చేసిందని తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా మెట్ కాంట్రాక్టర్లను అభినందించారు. ఒప్పందం ప్రకారం కల్వర్టులు, క్యాచ్‌పిట్లలో పేరుకుపోయిన పూడికను తొలగించడమే కాకుండా, హైడ్రాతో కలిసి నాలాల క్లియరెన్స్ పనులు కూడా చేపట్టడం వల్ల వరద నీరు సాఫీగా ప్రవహించిందన్నారు. ఈ సమిష్టి కృషి వల్లే నగరంలో వరద పరిస్థితులు తలెత్తలేదని తెలిపారు. కాంట్రాక్టర్లు వివరించిన ప్రకారం, 30 సర్కిళ్లకు వేర్వేరు కాంట్రాక్టర్లను నియమించడం ద్వారా అనేక మందికి ఉపాధి లభించింది. ఒక్కో డివిజన్‌లో మూడు బృందాల చొప్పున మొత్తం 150 మెట్ టీమ్‌లు, 2,250 మంది పనిచేశారు. వీరికి తోడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే 1,200 మంది స్టాటిక్ టీమ్ సభ్యులు సేవలందించారు. మొదటి వర్షంతోనే సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతున్నాయో హైడ్రా గుర్తించి, తక్షణ పరిష్కార మార్గాలను సూచించిందని కాంట్రాక్టర్లు తెలిపారు

హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు, ఎస్ఎఫ్‌వోలు అన్ని స్థాయిల్లో సహకారం అందించారని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. కొత్త సంస్థతో పని చేయడం మొదటిసారి అయినా ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదని, పని కష్టంగా అనిపించలేదని తెలిపారు.



అమీర్‌పేటలో పూర్తిగా పూడికపోయిన ఆరు భూగర్భ పైపులను క్లియర్ చేయడం, కృష్ణానగర్, యెల్లారెడ్డిగూడ, అంబేద్కర్ నగర్, టోలిచౌక్, పాతబస్తీ, ఎల్‌బీనగర్ వంటి ప్రాంతాల్లో నాలాల శుభ్రత పనులు చేయడం వల్ల ఈసారి వరద సమస్యలు తలెత్తలేదన్నారు. నగరవాసులు హైడ్రా పనితీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారని, ఆ విజయాల్లో తాము భాగస్వాములైనందుకు గర్వంగా ఉందని కాంట్రాక్టర్లు తెలిపారు. హైడ్రాతో కలిసి పనిచేయడం ఒక కొత్త, సంతృప్తికరమైన అనుభూతిగా మిగిలిందని వారు పేర్కొన్నారు.

## విలేఖరి ముసుగులో బెదిరింపులకు పాల్పడిన నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి అరెస్ట్




**తొర్రూర్, డిసెంబర్ 16, తరంగాలు :** ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ముసుగులో బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా ఏ 1గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ ను ఇదివరకే రిమాండ్ చేసిన విషయం తెలిసిందే.అయితే పరారీలో ఉన్న తొర్రూరు నమస్తే తెలంగాణ విలేకరి చెడుపాక పోల్ రాజు అనే వ్యక్తిని మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసి పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పలచడంజరుగుతుందని ఎస్సై ఉపేందర్ తెలిపారు.

## ఇల్లందలో బాల్ వివాహ్ ముక్తు భారత్ పై అవగాహన కార్యక్రమం




**వర్ధన్నపేట, డిసెంబర్ 16,తరంగాలు:** మండలంలోని ఇల్లంద గ్రామంలోని తుంగభద్ర గ్రామైక్య సంఘం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్, రమాదేవి మాట్లాడుతూ బాల్ వివాహ్ ముక్తు భారత్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ చట్టాలను వివరిస్తూ అమ్మాయికి 18 సంవత్సరాలు నిండక ముందు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని, బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలు తెలిపారు. చైల్డ్ హెల్ప్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 దాని ఉపయోగం, సైబర్ నేరాలు, మిషన్ వాత్సల్య పథకం, ఫోక్సో చట్టం, బేటి బచావో – బేటి పడావో, లింగ సమానత్వం, సుకన్య పథకం ,అలాగే 1930 ,100 , నంబర్లపై వివరంగా వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి రమాదేవి , వివోఏ కత్తి స్రవంతి, వివో ఓబి మెంబర్స్ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పురుషులు వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. సాంబశివరావు**



**హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు :** కుటుంబ నియంత్రణలో ఎలాంటి అపోహలు లేకుండా పురుషులు ముందుకు వచ్చి వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో సికేఎం ఆసుపత్రి అనుబంధ ఉర్సు ఆసుపత్రి లో పురుషులకు కుటుంబ నియంత్రణ క్యాంపు నిర్వహించడం జరిగింది.పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 15 మంది పేరు నమోదు చేసుకొని డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి సాంబశివరావు మాట్లాడుతూ పురుషులకు చేసే వేసెక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్. ఇది చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్ళు సాధారణమైన జీవితము గడపవచ్చు అని,పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపారు. గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని తెలిపారు.పురుషులు ముందుకు వచ్చి వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డా. ప్రతీక్, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

-పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది-హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్

ఆత్మకూరు లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు :** హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్,



దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు: 0 ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా,ఇందులగ్రామ పంచాయతీలు - 67 (మొత్తం 68, ఏకగ్రీవం - 1 పూర్తీ (గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు - 563 (మొత్తం - 634, ఏకగ్రీవం -71) ఓటర్లు : 111822 (పు : 54293 స్త్రీ : 57528, ఇతర : 1) ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ - 626, ఓ. పి. ఓలు - 897 ఉన్నారు.మొత్తం సిబ్బంది - 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి, రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

## కట్ర్యాల బిజెపి సర్పంచ్ రమ్య గెలుపు దేశానికి ఆదర్శం

సర్పంచ్ రమ్య కు శుభాకాంక్షలు తెలిపిన వన్నాల వెంకట రమణ



**వర్ధన్నపేట, డిసెంబర్ 16,తరంగాలు:** వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ సర్పంచ్ బీజేపీ బలపరిచిన రాయపురం రమ్య గెలుపు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కట్ర్యాల గ్రామ బీజేపీ సర్పంచ్ రాయపురం రమ్యను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ జన్ సంఘ్ ఆవిర్భావం నుండి వర్ధన్నపేట నియోజకవర్గం బీజేపీ పార్టీకి కంచు కోటగా ఉన్న విషయం తెలిసిందే, అలాంటి వర్ధన్నపేట నియోజకవర్గం కట్రియాల గ్రామంలో ఒక్కపుడు గుజ్జ యాదగిరి సర్పంచ్ గా ఎన్నికై బలమైన బీజేపీ అభ్యర్థి గా నిలిచారు.తదనంతరం రాష్ట్రంలో నెలకొన్న వివిధ కారణాల వల్ల బీజేపీ క్యాడర్ ఉన్నపటికీ వర్ధన్నపేట నియోజకవర్గం లో రెండు సార్లు బీజేపీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వర రావు గెలిచినప్పటికీ వివిధ కారణాల చేత క్యాడర్ బలంగా ఉన్న విజయం దిశగా వెళ్లలేకపోయింది. కానీ ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్టి రిజర్వేషన్ గా ఉన్న కట్రియాల గ్రామంలో రాయపురం రమ్య ఒక చదువుకున్న యువతి, ఎస్టీ మహిళ గా, ఒక్క రూపాయి కూడా ఓటరుకు ఇవ్వకుండా యువతతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాలకు మరియు దేశ హితం కోసం చేసే వి విధ పథకాలను గ్రామ ప్రజలకు వివరించి, వారిని ప్రతి ఒక్క ఓ టరుకు, ఓటుకు నోటు పంపిణీ చేసే దాష్టిక సంప్రదాయాన్ని పక్క న పెట్టి. తనను నమ్మి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తా నని హామీ ఇచ్చి, గడప గడపకు వెళ్లి ప్రతి ఓటరును కలిసి గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా అని మాట ఇచ్చి , ప్రజల అభిమానంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అబి.వృధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి ఈ పంచాయితీ ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఒక మహిళ రాయపురం రమ్య విజయం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యాన్ని గురిచేసింది అన్నారు. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ , బి.ఆర్.ఎస్ పార్టీలు మద్యం, డబ్బులు విచ్చల విడిగా పంపిణీ చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఓటరు కు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీలను అధికమించి గెలిచిన తీరును యావత్ ప్రజాస్వామ్యంలో ఒక చరిత్ర గా సర్పంచ్ రమ్య నిలిచిపోయిందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను, పేద ప్రజలకు వారు చూపించే ప్రేమను, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయానికి నాంది పలికిన గ్రామ యువత కు, ఓటర్లకు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాదాభివందనాలు, ధన్యవాదములు తెలిపారు

## సర్పంచ్,వార్డు సభ్యులకు అభినందనలు తెలిపిన వన్నాల వెంకట రమణ

**వర్ధన్నపేట, డిసెంబర్ 16, తరంగాలు:** ఇటీవల గెలుపొందిన సర్పంచ్,వార్డు సభ్యులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అభినందనలు తెలిపారు. ఐనవోలు మండలం పంతిని బీజేపీ సర్పంచ్ గా రామ్ భూపాల్ (కన్నయ్య) తో పాటు వార్డు సభ్యులగుంటి రజిత, కళ్లేపు రాఘవీర్, సాంబరాజు ,పొన్న వాసవిముంజ రజిత,అమీర్ పాషా మోడెం మహేందర్ లు విజయం సాధించారు.ఈ సందర్భంగా బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వల్ల వెంకటరమణ సర్పంచ్,వార్డు సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడంలో సఫలమయ్యారు. దీనికి అభ్యర్థుల చరిష్మ కూడా తోడుకావడం పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింకేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న



విధానాలతోనే గ్రామాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ ప్రాబల్యం మరింత పెరగడం ఖాయమనీ అన్నారు

## నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత

**బీజేపీ ప్రభుత్వానికి చావు దెబ్బ**



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు :** నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత బీజేపీ ప్రభుత్వానికి చావు దెబ్బ అని,ధర్మమే గెలిచింది,అధర్మము ఓడిపోయిందని మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజి రెడ్డి జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్ అన్నారు.వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎద్దు సత్య నారాయణ, నరుకుడు వెంకటయ్య,అబ్బిడి రాజి రెడ్డి, వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మోదీ సర్కార్ దురుద్దేశం, చట్ట విరుద్ధ చర్యలు పూర్తిగా బట్ట బయలు అయ్యాయని అన్నారు. యంగ్ ఇండియన్ కేసులో కాంగ్రెస్ నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీ అగ్రా నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారులపై ఈడి చేపట్టిన విచారణను న్యాయస్థానం పూర్తిగా చట్ట విరుద్ధమని మరియు దురుద్దేశపురితామని తేల్చింది. ఈడి కేసు పరిధికి అతీతమైనదని ఎఫ్.ఐ.ఆర్.లేకుండా కేసు ఉండదని కోర్టు తీర్పు ఇచ్చింది.గత దశాబ్దాల కాలంగా మోదీ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్ష పార్టీపై రాజకీయ ప్రేరేపితంగా సాగిస్తున్న ఈ విచారణ భారతదేశ ప్రజల ముందు బట్ట బయలు అయింది.మానిలాండరింగ్ కేసు లేదు నేర పూరిత ఆదాయం లేదు, ఆస్తుల బదిలీ లేదు,ఇవ్వన్నీ రాజకీయ కక్ష సాధింపు అని కోర్టు తేల్చింది.మోదీ, అమిత్ షా కుట్రలు ఓడి పోయాయన్నారు. ప్రతి భారతీయుడి హక్కుల కోసం పోరాడటానికి కట్టు బడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అందుకే ధర్మము ముందు అధర్మము ఓడిపోయిందన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**హనుమకొండ డిసెంబర్ 16,తరంగాలు :** :అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గల 27, 32, 35, 37, 38, 41వ డివిజన్లలో మంత్రి కొండా సురేఖ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారుఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

# గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలి

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**న్యూఢిల్లి, డిసెంబర్ 16,తరంగాలు :**

వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలన, గ్రామీణ మౌలిక సదుపాయాల పురోగతిపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం కింద వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు ఎంత మేరకు నిధులు కేటాయించారో, వాటి వినియోగ ధృవీకరణ పత్రాలు సమర్పణ స్థితిగతులపై వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ( ఆర్ జి ఎస్ ఏ) పథకం కింద మహిళా సర్పంచులు, మహిళా ప్రజాప్రతినిధులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ పొందిన మహిళల సంఖ్యను వెల్లడించాలని అడిగారు. అలాగే గ్రామ పంచాయతీల్లో పారదర్శక పాలన కోసం ఈ -గ్రామ్ స్వరాజ్ పోర్టల్ వంటి డిజిటల్ పాలనా సాధనాల అమలు స్థితి ఏమిటి, వరంగల్ జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఈ పోర్టల్‌ను వినియోగిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి వరంగల్ జిల్లాలో పూర్తయిన ప్రాజెక్టులు, ప్రగతిలో ఉన్న పనుల వివరాలు తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డా. కడియం కావ్య డిమాండ్



చేశారు.గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు, అధికారాలు అందితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, నిధుల వినియోగంలో పారదర్శకత, మహిళా నాయకత్వానికి బలమిచ్చే శిక్షణ అత్యంత కీలకమని ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలని ఎంపీ స్పష్టం చేశారు.దీనికి స్పందించిన కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), 2020-21 నుంచి 2023-24 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 6,021.18 కోట్లు అన్‌టైడ్, టైడ్ నిధులుగా విడుదల చేసినట్లు తెలిపారు. 2020-21లో రూ. 1,847 కోట్లు, 2021-22లో రూ. 1,365 కోట్లు, 2022-23లో రూ. 1,415 కోట్లు, 2023-24లో రూ. 1,424.18 కోట్లు విడుదలైనట్లు మంత్రి వివరించారు.అయితే 2024-25కు సంబంధించి రూ. 1,514 కోట్లు, 2025-26కు రూ. 1,477 కోట్లు నిధులు ఇంకా విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికైన గ్రామీణ స్థానిక సంస్థలు లేకపోవడం, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల అమలులో లోపాలు ఉండటమే ఇందుకు కారణమని చెప్పారు. పంచాయతీల స్థాయిల వారీగా నిధుల పంపిణీ రాష్ట్రాల బాధ్యతేనని, కేంద్ర ప్రభుత్వం వద్ద అలాంటి డేటా లేదని మంత్రి స్పష్టం చేశారు. మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ అంశంపై స్పందిస్తూ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ( ఆర్ జి ఎస్ ఏ) పునరుద్ధరణ తర్వాత 2022-23 నుంచి దేశవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళలకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఇందులో 27.3 లక్షల మంది ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని చెప్పారు. అలాగే పంచాయత్ నేత్రి అభియాన్ కింద 2025 నవంబర్ 25 నాటికి 44,143 మంది మహిళా నాయకులను నాయకత్వం, పాలన, కమ్యూనికేషన్, నిర్ణయాత్మక నైపుణ్యాల్లో శక్తివంతం చేసినట్లు వివరించారు. డిజిటల్ పాలనపై సమాధానంగా, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ ద్వారా 2024-25లో 2.55 లక్షల గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలు అప్లోడ్ చేశాయని, పీఎఫ్ఎంఎస్ అనుసంధానంతో రూ. 61 వేల కోట్లకు పైగా నిధులు నేరుగా బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకత కోసం మెరి పంచాయత్, గ్రామసభల నిర్వహణకు పంచాయత్ నిర్ణయ్, ఆడిట్లకు ఆడిట్ ఆన్‌లైన్ వంటి యాప్‌లు ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. గ్రామీణ రహదారులు, తాగునీటి పనులపై అడిగిన ప్రశ్నకు పంచాయతీలు రాష్ట్ర పరిధిలోకి వస్తాయని, పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద లేవని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే నిధుల సకాలంలో విడుదల, సమర్థ వినియోగం, మహిళల నాయకత్వానికి మద్దతు, డిజిటల్ పాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వరంగల్ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరా

# ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మూడవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది**

**పారదర్శకంగా విధులు నిర్వహించాలి**

**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 16 తరంగాలు :**

మూడవ విడత గ్రామాల్లో పోలింగ్ ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లాలో డిసెంబర్ 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కేంద్రంలో ఆర్.వో. లు, పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. డిసెంబర్ 17 బుధవారం మూడవ విడతలో జిల్లా నందు ఏడు మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సింగరేణి, ఏన్కూర్ పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ సరళిని,



బ్యాలెంట్ పేపర్ ను బ్యాలెట్ బాక్స్ లో ఓటర్ల వేసే విధానాన్ని ఖచ్చితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షారైనా, మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారుల

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 16 తరంగాలు :**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 16,(తరంగాలు):**

మండల కేంద్రమైన జఫర్ గడ్ లో పడమల కొండ చుట్టూ మంగళవారం స్వాతి నక్షత్రంలో వివిధ గ్రామాలకు చెందిన 100 మంది భక్తులు గిరి ప్రదక్షణ చేసారు.జఫర్ గడ్ పడమర కొండపై శ్రీలక్ష్మీనరసింహస్వామి సతీసమేతుడై వెలసియున్నాడు.కాగా గత కొద్ది నెలలుగా. లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ గిరి పరీక్ష కార్యక్రమాన్ని భక్తుడు నిర్వహిస్తున్నారు రోజురోజుకు స్వాతి నక్షత్రంలో గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారుప్రతి నెల వచ్చేటువంటి స్వాతి నక్షత్రం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఉంటే కాకుండా మంగళవారం రోజున మండల కేంద్రంలోని పాతూరులో గల బైరాగి ఆంజనేయ స్వామికి భక్తులు చందనం వేయించడం జరిగిందని అర్చకులు వెంకన్నచార్యులు తెలిపారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గిరిప్రదక్షిణ చేసే భక్తులకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం గుట్ట చుట్టూ రహదారి నిర్మించాలని భక్తులు కోరారు ఈ గిరి ప్రదర్శన చేపట్టిన భక్తులకు కరీంనగర్ వాస్తవ్యులు దేవుళ్ళపల్లి దాస్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద్ అధికరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్లను ఆకట్టుకునేలా హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**చెన్నారావుపేట తరంగాలు డిసెంబర్ 16**

వరంగల్ జిల్లాలో మూడవ విడతలో బుధవారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో రమూడవ విడతలో ఈ నెల 17వ తేదీన బుధవారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ మేరకు నర్సంపేట మండలం: లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం: ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం: ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాడ్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం:రెడ్లవాడ,ఆలంఖానిపేట్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను ఆకట్టుకునేలాహరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు.ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కునువినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.

# పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

**దళిత బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న మాస్ సంస్థ**

**-వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్**



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 16, తరంగాలు:**

పేద బిడ్డల ఉన్నత చదువులని దళిత విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా మాస్ సంస్థ పని చేస్తుందని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, మాస్ సంస్థ ప్రతినిధి డాక్టర్ సినపల్లి విజయ్ కుమార్ లు అన్నారు. వర్ధన్నపేట మండలం, అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని బంక సుమాంజలి (పాలిటెక్నిక్ డిప్లమా ఫైనల్ ఇయర్ చదువుతుంది) చదువులో ఎంతో ప్రతిభ ఉన్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంభం ఇద్దరి అమ్మాయిలను చదివిస్తున్న వీరి కుటుంభం నేపథ్యం తెలుసుకున్న మహా ఆది సేవ సంస్థలి సభ్యులు డా' విక్రమ్ కుమార్ సీనపల్లి సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా, మంగళవారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు మరియు పుస్తకాల అవసరానికి సంస్థ నుండి 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు డా ' విజయ్ కుమార్ మాట్లాడుతూ డా బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ అనే సిద్ధాంతం మీద మాస్ గత 5 సంవత్సరాలుగా మన రెండు తెలుగు రాష్ట్రాలలో, దాదాపు 250 మంది పేద విద్యార్థులకు రూ.30,18,208 ఆర్థిక సహాయాన్ని అందజేసిందని డా విజయకుమార్ తెలిపారు. ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380కి కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ సభ్యులు , డా సీనపల్లి విక్రమ్ కుమార్, డా"శివ శంకర్, గాయాల సుమన్, త్నుమ్మల శ్రీధర్ గ్యాస్, చిలుముల రవి, సూరాప్ నిరంజన్, దితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

చెన్నారావుపేట,16 డిసెంబర్, తరంగాలు: వరంగల్ జిల్లాలో మూడవ విడతలో బుధవారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో రమూడవ విడతలో ఈ నెల 17వ తేదీన బుధవారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు.

ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు.ఈ మేరకు నర్సంపేట మండలం: లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం: ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం: ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాద్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం: రెడ్లవాడ, ఆలంఖానిపేట్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను ఆకట్టుకునేలాహరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు.ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.






# అడ్వకేట్ కరుణారావుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఫెల్లోషిప్ అవార్డు

**మారుమూల ప్రాంతం నుండి ఢిల్లీ స్థాయిలో అవార్డు అందుకున్న కరుణారావు అడ్వకేట్ కరుణా రావుకి అభినందనల వెల్లువ**





ప్రకాశం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు : న్యూఢిల్లీ, డిసెంబర్ 12, 2025– భారతీయ దళిత సాహిత్య అకాడమీ దళిత రచయితల 41వ జాతీయ సమావేశంలో అడ్వకేట్ కరుణారావుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఫెల్లోషిప్ అవార్డు 2025 ప్రదానం చేసింది. రమణారెడ్డి పాలెం గ్రామం, ముండ్లమూరు మండలం ,ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సింగయ్య కుమారుడు అడ్వకేట్ కరుణారావు పదమూడు సంవత్సరాలు పైగా హైదరాబాద్లో న్యాయవాద వృత్తిలో ఉన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల యువత సాధికారత కోసం కృషి చేస్తున్నారు. అతని కృషి ఫలితంగా 450 మందికి పైగా యువతీయువకులు లబిపొందారు. ఈ సందర్భంగా కరుణారావు తన కుటుంబానికి తల్లిదండ్రులకు, ముఖ్యంగా తన తండ్రికి, మార్గదర్శకులకు, ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, బెంగళూరు డైరెక్టర్ ఎఫ్ ఆర్. సెల్వరాజ్ ఎస్జె యూనిట్ హెడ్.ఫర్.



ఫ్రాన్సిష్ బాలరాజ్ ఎస్ జె, సహెూద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారఈ గుర్తింపు నాది మాత్రమే కాదు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వారందరికీ చెందుతుంది అని అన్నారు. భవిష్యత్తులో కూడా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని కరుణారావు ప్రతిజ్ఞ చేశారు. మరిన్ని గ్రామాలకు చేరువై, అక్కడి ప్రజల్లో అవగాహన పెంచి, సమానత్వం సాధించేందుకు కృషి చేస్తాను అని అన్నారు. ఈ అవార్డు కరుణారావు సామాజిక సేవకు, యువత సాధికారత కోసం చేస్తున్న కృషికి తార్కాణమని మేధావులు అభినందిస్తున్నారు

**ప్రభుత్వ పాఠశాలల**

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు : వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం మరియు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో 13 మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డిసెంబర్ 18 నుండి 23 వరకు నిర్వహించనున్నట్లు సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు.వినియోగ దారుల చట్టం,హక్కులు, బాధ్యతలు మరియు సమస్యల పరిష్కారానికి మార్గాల పై వ్యాసరచన పోటీలు ఉంటాయి. సమయం 1 గంట. స్థలం: వరంగల్ జిల్లాలోని 13 మండలాల మండల సెంటర్ లోని ప్రభుత్వ పాఠశాలలో. ప్రతీ హైస్కూల్ లో నుండి 2 ఇద్దరు చొప్పున పాల్గొన వలసిందిగా కోరారు.విజేతలకు వెంటనే అక్కడే అధికారులచే మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**మేము సైతం ప్రజా సేవకు అంటున్న**

## హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు : హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ లో రోడ్డు ప్రమాదంలో చాలా మంది వాహనా దారులు ఇబ్బందులు పడుతున్నారు.దీనిని గమనించిన హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి మంగళవారం సిమెంట్ క్రాషర్ తెప్పించి దగ్గర వుండి రోడ్డు వేయించారు. ఈ సందర్భంగా వాహనదారులు, స్థానికులు పోలీసులకు అభినందనలు తెలిపారు.

## మన స్త్రీనిధి యాప్‌తో అక్రమాలకు చెక్



స్టేషన్‌ఘన్‌పూర్, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలకు సాధారణ రుణాలతో పాటు అత్యవసర సమయంలో వ్యాపారాలు చేసుకునేందుకు స్త్రీనిధి ద్వారా ప్రభుత్వం రూ.లక్ష నుంచి మూడు లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తోంది. కానీ అప్పులు తీసుకున్న వారిలో 20 నుంచి 30 శాతం మంది చెల్లింపులు జరగకపోవడం వంటి కారణాలతో గ్రూపులో ఉన్న సభ్యులందరూ ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇదే సమయంలో కొంతమంది సభ్యులు చెల్లించేందుకు సొమ్ములను గ్రామ స్థాయిలో గ్రామదీపికలకు, పట్టణ స్థాయిలో ఆర్పీలకు ఇస్తున్నారు. కొంతమంది వాటిని తమ సొంతానికి వాడుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. స్త్రీనిధి సీఆర్పీలు, సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి బకాయి విషయం అడిగే వరకు వారికి తెలియటంలేదు. దీన్ని నివారించేందుకు ప్రభుత్వం 'మన స్త్రీనిధి' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో సంఘ సభ్యుల వివరాలతో పాటు వారు స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలు, చెల్లింపుల వివరాలు అందుబాటులో ఉంటాయి.డౌన్‌లోడ్ ఇలా..ప్లే స్టోర్ ద్వారా 'మన స్త్రీనిధి' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఆ సంఘం సభ్యుల వివరాలు కనిపిస్తాయి. అందులోనే రుణం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా కల్పించారు. గతంలో అప్పు తీసుకుంటే ఎంత చెల్లించారు. ఇంకా ఎంత చెల్లించాలి. ఎన్ని నెలలు చెల్లించాలన్న వివరాలు కనిపిస్తాయి. ఫోన్ నంబర్ అప్‌డేట్ చేయకపోతే సంబంధిత అధికారులకు లేదా సీవోల ద్వారా అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. రుణ వాయిదా సొమ్మును చెల్లించాలనుకునే వారు ఎవరికీ ఇవ్వకుండా ఫోన్ యాప్‌లో మనస్త్రీనిధి తెలంగాణ అని టైప్ చేస్తే చెల్లించాల్సిన నెల వాయిదా కనిపిస్తోంది. తద్వారా చెల్లింపులు తేలికతో పాటు భద్రత ఉంటుంది.

**పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు**




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 16,తరంగాలు: గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

**భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం**
**రాష్ట్ర ప్రభుత్వం వెంటపడుతున్నాం**
**రాగానే పనులు మొదలు పెడతాం**
**ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన**

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 16 తరంగాలు :

ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు.ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు




గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం – పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబినిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**20న మహాసభల విజయవంతానికి యూనియన్ నేతల పిలుపు**

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 16 తరంగాలు : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మూడో మహాసభల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కలెక్టర్ ను మహాసభలకు ఆహ్వానించారు. కలెక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. ఈనెల 20న ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే ఖమ్మం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు




మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నికరంగా పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వ సాగర్, కూరాకుల గోపి, ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేష్, మానుకొండ రవి కిరణ్, పత్తి శ్రీను మధుశ్రీ, గణేష్, అర్షద్ తదితరులు ఉన్నారు.

# నేషనల్ హైవే నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి**
**నిర్మాణ పనులుపై అధికారులతో సమీక్ష**

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 16 తరంగాలు : జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో భూసేకరణ ప్రక్రియ, నేషనల్ హైవే నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ




సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ఖమ్మం-దేవరపల్లి, ఖమ్మం-కురవి సెక్షన్, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మిగులు భూముల భూసేకరణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జిలు, వియుపి లు, ఆర్ఓబి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాగపూర్-అమరావతి ప్యాకేజి-1, 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఎన్ హెచ్ఏఐ పిడి రామాంజనేయ రెడ్డి, ఇఇ యుగంధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు




# కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు దక్కించుకున్న కేకేఆర్..

## - ఐపీఎల్ వేలంలో విదేశీ ఆటగాడికి హైయెస్ట్ ధర

అబుదాబి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం అబుదాబిలో ఘనంగా ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేయగా, ఆ వెంటనే జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. తొలుత జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చాడు. అయితే ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపించకపోవడంతో అతడు అమ్ముడుపోలేదు. అనంతరం డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా, ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది. పృథ్వీ షా, డెవాన్ కాన్వే లాంటి పేరున్న ఆటగాళ్లు కూడా ఆశ్చర్యకరంగా అమ్ముడుపోకుండా నిలిచిపోయారు.అసలు ఆసక్తి అంతా కామెరాన్ గ్రీన్ వేలానికి వచ్చిన సమయంలో నెలకొంది. రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన గ్రీన్‌ను మొదట ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ రంగంలోకి దిగడంతో పోటీ తీవ్రత పెరిగింది. ధర రూ.13 కోట్ల దాటిన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా బరిలోకి దిగింది. చెన్నై, కోల్‌కతా మధ్య సాగిన రసవత్తర పోటీ చివరకు కేకేఆర్‌కు అనుకూలంగా ముగిసింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ కామెరాన్ గ్రీన్‌ను ఏకంగా రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసి సంచలనం సృష్టించిందిఈ ధరతో గ్రీన్ ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. మొత్తం వేలాల్లో అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల జాబితాలో రిషబ్ పంత్ రూ.27 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా, శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు కామెరాన్ గ్రీన్ రూ.25.20 కోట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఇదిలా ఉండగా, గ్రీన్ తర్వాత వేలానికి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ జట్టూ ఆసక్తి చూపించకపోవడంతో అతడు కూడా అమ్ముడుపోలేదు. ఈ వేలంతో ఐపీఎల్ 2026 సీజన్‌పై అంచనాలు మరింత పెరిగాయని క్రికెట్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి


### రూ.7 కోట్లకు వెంకటేశ్ అయ్యర్‌ను

# దక్కించుకున్న ఆర్‌సీబీ..

## - మళ్లీ ముంబయికే క్వింటన్ డికాక్


అబుదాబి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు ముందు మంగళవారం అబుదాబి వేదికగా మినీ వేలం ఘనంగా ప్రారంభమైంది. పది ఫ్రాంచైజీల్లో మొత్తం 77 స్లాట్లు ఖాళీగా ఉండగా, ఈ వేలంలో 350 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ జాబితాలో పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, వెంకటేశ్ అయ్యర్‌తో పాటు కామెరాన్ గ్రీన్ వంటి స్టార్ ఆటగాళ్లు కూడా ఉండటం ఆసక్తిని పెంచింది. మొత్తం షార్ట్‌లిస్ట్‌లో 16 మంది క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్లు, 98 మంది క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు, 230 మంది అన్‌క్యాప్డ్ భారతీయులు, 14 మంది అన్‌క్యాప్డ్ ఓవర్సీస్ ప్లేయర్లు ఉన్నారఇప్పటి వరకు జరిగిన వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ నిలిచాడు. అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసి, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు నెలకొల్పింది. ఆ తర్వాత భారత ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య పోటీ నెలకొంది. చివరకు ఆర్‌సీబీ రూ.7 కోట్ల ధరతో వెంకటేశ్ అయ్యర్‌ను తమ జట్టులోకి తీసుకుంఆల్‌రౌండర్ల విభాగంలో వేలానికి వచ్చిన గస్ అట్కిన్సన్, రచిన్ రవీంద్ర, లియామ్ లివింగ్‌స్టోన్ అమ్ముడుపోలేదు. అలాగే రూ.1 కోటి బేస్ ప్రైజ్‌తో వచ్చిన వియాన్ ముల్డర్, దీపక్ హుడా కూడా ఫ్రాంచైజీల ఆసక్తి పొందలేకపోయారు. శ్రీలంక స్టార్ ఆల్‌రౌండర్ వనిందు హసరంగాను లక్నో సూపర్ జెయింట్స్ రూ.2 కోట్లకు దక్కించుకుందక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్ మళ్లీ ముంబయి ఇండియన్స్‌కే చేరాడు. అతడిని ముంబయి జట్టు రూ.1 కోటి బేస్ ప్రైజ్‌కు కొనుగోలు చేసింది. ఇక బెన్ డకెట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు తీసుకోగా, న్యూజిలాండ్ ఆటగాడు ఫిల్ అలెన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ అదే ధరకు దక్కించుకుంది. న్యూజిలాండ్ బౌలర్ జాకబ్ డఫీని ఆర్‌సీబీ రూ.2 కోట్లకు కొనుగోలు చేసిందిఇక వేలంలో అత్యంత ఉత్కంఠ రేపుతున్న బిడ్డింగ్ శ్రీలంక పేసర్ మతీషా పతిరానాపై కొనసాగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో మొదలైన బిడ్ ఇప్పటికే రూ.16 కోట్లను దాటింది. దీంతో ఐపీఎల్ 2026 మినీ వేలం మరింత ఉత్కంఠభరితంగా మారింది.




### కశ్మీరీ పేసర్‌కు 8.40 కోట్లు..

# స్పిన్ మాంత్రికుడిని పట్టేసిన రాజస్థాన్






అబుదాబి ,ఐపీఎల్ 2026 మినీ వేలం అబుదాబి వేదికగా ఉత్కంఠభరితంగా సాగుతోంది. పదొమ్మిదవ సీజన్‌కు ముందు నిర్వహిస్తున్న ఈ వేలంలో భారత, విదేశీ క్రికెటర్లపై ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు వెచ్చిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ వేలంలో జమ్ముకశ్మీర్‌కు చెందిన యువ పేసర్ అఖీబ్ దార్ అనూహ్యంగా భారీ ధర పలికాడు. దేశవాళీ క్రికెట్‌లో తన వేగం, స్వింగ్‌తో ఆకట్టుకుంటున్న దార్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ 8.40 కోట్ల రూపాయలకు అతడిని తమ జట్టులోకి తీసుకుంది. కశ్మీర్ నుంచి వచ్చిన పేసర్‌కు ఇంత భారీ ధర రావడం ఐపీఎల్ చరిత్రలోనే ప్రత్యేక సంఘటనగా నిలిచింఇప్పటివరకు జరిగిన వేలంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ రికార్డు స్థాయిలో 25.20 కోట్ల రూపాయలకు కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతికి వెళ్లాడు. దీంతో అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా అతడు చరిత్ర సృష్టించాడు. అలాగే శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానాను కూడా కోల్‌కతా జట్టు 18 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి తమ బౌలింగ్ దళాన్ని మరింత బలోపేతం చేసింది.ఇక రాజస్థాన్ రాయల్స్ భారత యువ స్పిన్ సంచలనం రవి బిష్ణోయ్‌ను 7.2 కోట్ల రూపాయలకు దక్కించుకొని స్పిన్ విభాగాన్ని బలంగా మార్చుకుంది. గత సీజన్‌లో భారీ ధర అందుకున్న వెంకటేశ్ అయ్యర్ ఈసారి 7 కోట్ల రూపాయలకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు వెళ్లాడు. న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీని కూడా బెంగళూరు జట్టు 2 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది.చెన్నై సూపర్ కింగ్స్ వెస్టిండీస్ స్పిన్నర్ అకీల్ హొసేన్‌ను 2 కోట్ల రూపాయలకు దక్కించుకోగా, లక్నో సూపర్ జెయింట్స్ దక్షిణాఫ్రికా సీనియర్ పేసర్ అన్రిచ్ నోర్జ్జిని 2 కోట్లకు కొనుగోలు చేసింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్‌ను 2 కోట్లకు తమ జట్టులో చేర్చుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను 2 కోట్ల రూపాయలకు కొనగా, ముంబయి ఇండియన్స్ క్వింటన్ డికాక్‌ను 1 కోట్ల రూపాయకు తిరిగి తమ గూటికి చేర్చుకుంది. అలాగే శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగను లక్నో జట్టు 2 కోట్ల రూపాయలకు దక్కించుకుందిమొత్తంగా చూస్తే ఈ మినీ వేలంలో యువ ప్రతిభకు పెద్దపీట వేస్తూ ఫ్రాంచైజీలు వ్యూహాత్మకంగా అడుగులు

## కేకేఆర్ జట్టులోకి శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా.. రూ.18 కోట్లకు హాట్ పిక్

ఐపీఎల్ 2026 మినీ వేలం అబుదాబి వేదికగా ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. మొత్తం 77 స్లాట్స్ కోసం భారత, విదేశీ క్రికెటర్లు పోటీపడుతుండగా, ఇప్పటివరకు జరిగిన వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను రూ.25.20 కోట్ల భారీ ధరకు దక్కించుకున్న కేకేఆర్, తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానాను రూ.18 కోట్లకు కొనుగోలు చేసి తన జట్టులోకి చేర్చుకుంరూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన పతిరానా కోసం తొలుత ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ పోటీపడ్డాయి. ఇరు జట్లు రూ.13 కోట్ల వరకు బిడ్‌ను తీసుకెళ్లాయి. ఆ దశలో కేకేఆర్ రంగంలోకి దిగగా, చెన్నై సూపర్ కింగ్స్ కూడా పతిరానాను తిరిగి దక్కించుకునేందుకు ఆసక్తి చూపింది. బిడ్డింగ్ మరింత వేడెక్కగా, కేకేఆర్ రూ.16 కోట్లకు చేరింది. అయినప్పటికీ లక్నో వెనక్కి తగ్గలేదు. చివరకు కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.18 కోట్ల తుది బిడ్‌తో పతిరానాను దక్కించుకుంమిచెల్ స్టార్క్ స్థానాన్ని భర్తీ చేసే డెత్ ఓవర్ స్పెషలిస్ట్ కోసం కేకేఆర్ తీవ్రంగా ప్రయత్నించింది.







# కుర్రాళ్లకు జాక్‌పాట్.. రూ.14.20 కోట్లు పలికిన చిచ్చరపిడుగులు..!

ఐపీఎల్ 2026 మినీ వేలంలో యువ ఆటగాళ్లు సంచలనం సృష్టిస్తున్నారు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న కుర్రాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు కుమ్మరిస్తూ భవిష్యత్ జట్లను నిర్మించుకుంటున్నాయి. ఈ వేలంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్ల ధర పలికాడు. కేవలం రూ.30 లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన ప్రశాంత్‌ను చెన్నై సూపర్ కింగ్స్ భారీ పోటీ మధ్య తమ జట్టులోకి తీసుకుంది. అతడి విధ్వంసక బ్యాటింగ్, ఉపయోగకరమైన స్పిన్ బౌలింగ్‌నే ఈ భారీ ధరకు కారణంగా విశ్లేషకులు చెబుతున్నారఇక మరో యువ ఆటగాడు కార్తిక్ శర్మ కూడా ఇదే స్థాయిలో హాట్ ప్రాపర్టీగా మారాడు. వికెట్ కీపర్ బ్యాటర్ అయిన కార్తిక్ కోసం చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య తీవ్ర పోటీ జరిగింది. చివరకు చెన్నై ఫ్రాంచైజీ రూ.14.20 కోట్లకు కార్తిక్‌ను దక్కించుకుంది. అనుభవజ్ఞులైన ఆల్‌రౌండర్ల స్థానాలను భర్తీ చేసే భవిష్యత్ ప్లేయర్లుగా వీరిని తీర్చిదిద్దాలనే వ్యూహంతోనే చెన్నై ఈ యువకులపై భారీ పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోందేశవాళీ క్రికెట్‌లో ప్రశాంత్ వీర్ ప్రదర్శన ఆకట్టుకునే స్థాయిలో ఉంది. ఇటీవల యూపీ టీ20 లీగ్‌లో 155.34 స్ట్రయిక్ రేటుతో 320 పరుగులు చేశాడు. అదే సమయంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 8 వికెట్లు కూడా తీసి ఆల్‌రౌండర్‌గా తన విలువను నిరూపించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 112 పరుగులు చేయడంతో పాటు బంతితో 9 వికెట్లు పడగొట్టి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడకేవలం 19 ఏళ్ల వయసులోనే కార్తిక్ శర్మ కూడా దూకుడు బ్యాటింగ్‌తో పేరు తెచ్చుకున్నాడు. ఇప్పటివరకు టీ20ల్లో 12 మ్యాచ్‌లు ఆడిన అతడు 162.93 స్ట్రయిక్ రేటుతో 334 పరుగులు సాధించాడు. వికెట్ కీపింగ్‌లోనూ మెరుగైన నైపుణ్యం ఉండటంతో అతడిపై ఫ్రాంచైజీలు భారీ ఆసక్తి చూపించాయిమొత్తంగా చూస్తే ఐపీఎల్ 2026 మినీ వేలంలో యువ ఆటగాళ్లకు నిజమైన జాక్‌పాట్ తగిలినట్టే కనిపిస్తోంది. అనుభవజ్ఞులకంటే భవిష్యత్ స్టార్‌లపై దృష్టి పెట్టిన ఫ్రాంచైజీల వ్యూహం ఈ వేలంలో స్పష్టంగా కనిపిస్తోందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి







# వీకెండ్ వైబ్స్.. తల్లైనా తరగని అందం..

తాజాగా తాను వీకెండ్ లో తీసుకున్న ఫోటోలను ఇప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వీకెండ్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది.అలియా భట్.. ప్రముఖ బాలీవుడ్ బ్యూటీగా సినీ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. నేచురల్ బ్యూటీగా పేరు సొంతం చేసుకుంది. తన అందం, అభినయంతో పాటు యాక్షన్ పర్ఫామెన్స్ తో హీరోలతో సమానంగా పోటీపడుతూ సినిమాలు చేస్తోంది.అంతేకాదు బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ఒకరిగా స్థానం సంపాదించుకుంది. హిందీలోనే కాదు ఇటీవల తెలుగులో కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది ఆలియా భట్. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్ చరణ్ కాంబినేషన్లో వచ్చిన ఆర్ఆర్ఆర్ చిత్రంలో రాంచరణ్ కు జోడిగా సీత పాత్రలో నటించి, తన అద్భుతమైన నటనతో తెలుగు అభిమానుల హృదయాలను దోచుకుంది.కెరియర్ పీక్స్ లో ఉండగానే ప్రముఖ నటుడు రణబీర్ కపూర్ తో ఏడడుగులు వేసిన ఈమె.. అదే ఏడాది పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆ పాపకు రాహా అని నామకరణం చేసిన విషయం తెలిసిందే. ఇక ఇటీవల తన కూతురికి నవంబర్లో పుట్టినరోజు వేడుకలను జరిపిన ఈ జంట.. రాహా కోసం ప్రత్యేకంగా నిర్మించిన 350 కోట్ల విలువైన విల్లాలోకి అడుగుపెట్టారు. అందుకు సంబంధించిన ఫోటోలను కూడా ఆలియా షేర్ చేసిన విషయం తెలిసిందే. అలా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకునే ఈమె.. తాజాగా మరో ఔట్ ఫిట్ లో దర్శనమిచ్చి అభిమానులను సర్ప్రైజ్ చేసిందితాజాగా తాను వీకెండ్ లో తీసుకున్న ఫోటోలను ఇప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వీకెండ్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. బ్లాక్ అవుట్ ఫిట్ లో దర్శనమిచ్చిన ఈమె సింపుల్ గా వైట్ స్టోన్స్ పొదిగిన నెక్ చౌకర్ తో తన మెడను ఫుల్ ఫిల్ చేసింది. ఇక సింపుల్ లుక్ లో తన మేని ఛాయను రెట్టింపు చేసుకుంది ఆలియా భట్. ప్రస్తుతం ఆలియా భట్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన ఫాలోవర్స్ ఈ ఫోటోల కోసం ఎప్పటినుంచి ఎదురుచూస్తున్నామో నీకు తెలుసా? అంటూ కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది మనలో కాన్ఫిడెంట్ పెరగాలి అంటే బ్లాక్ పర్ఫెక్ట్ ఛాయిస్ అంటూ కామెంట్ చేశారు. ఇంకొంతమంది తల్లి అయినా ఈమెలో ఏమాత్రం అందం తగ్గడం లేదు అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఏది ఏమైనా ఆలియా ధరించిన ఈ బ్లాక్ అవుట్ ఫిట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది అనడంలో సందేహం లేదు.ప్రస్తుతం సంజయ్ లీలా దర్శకత్వంలో లవ్ అండ్ వార్ అనే చిత్రంలో నటిస్తోంది. అలాగే శివ్ రావైల్ దర్శకత్వంలో వస్తున్న ఆల్ఫా అనే సినిమాలో కూడా నటిస్తోంది. అలాగే బ్రహ్మాస్త్ర సీక్వెల్స్ లో కూడా నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఏది ఏమైనా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.



# రష్మిక మందన్నా థామాను ఇక ఫ్రీగా చూసేయొచ్చు..

ముంబై దీపావళి సీజన్‌లో విడుదలైన బాలీవుడ్ హారర్ చిత్రం థామా థియేటర్లలో మిశ్రమ స్పందన పొందిన సంగతి తెలిసిందే. మ్యాడ్‌డాక్ హారర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమాలో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటించారు. థియేటర్లలో ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయిన ఈ చిత్రం తరువాత ఓటీటీ బాట పట్టింది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా రెంటల్ పద్ధతిలో అందుబాటులోకి వచ్చిన థామా, ఇప్పుడు ప్రేక్షకులకు ఉచితంగా వీక్షించే అవకాశం కల్పిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారికి ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ఈ సినిమాను వీక్షించవచ్చు. హిందీ, తెలుగు భాషల ఆడియోతో పాటు ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ఈ చిత్రం అందుబాటులో ఉందితెలుగులో డబ్బింగ్‌తో విడుదలైన థామాకు అక్కడ కూడా యావరేజ్ టాక్ మాత్రమే వచ్చింది. అయితే థియేటర్లలో పెద్దగా ఆకట్టుకోలేని సినిమాలు ఓటీటీలో మంచి స్పందన పొందడం కొత్తేమీ కాదు. ఈ నేపథ్యంలో థామా కూడా ఓటీటీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి. ఆదిత్య సర్పోట్‌దర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో నటించగా, సచిన్%-%జిగర్ సంగీతం అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ అతిథి పాత్రల్లో కనిపించారు. హారర్ కాన్సెప్ట్ ఇష్టపడే ప్రేక్షకులు ఇప్పుడు ఈ సినిమాను ఇంట్లోనే సౌకర్యంగా చూసే అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు




# శివన్న ఉపేంద్రల మెగా మల్టీస్టారర్ '45' ట్రైలర్ విడుదల

బెంగళూరు :కన్నడ చిత్రసీమలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న మెగా మల్టీస్టారర్ చిత్రం '45' ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో రాజ్ బి. శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నాడు. విడుదలైన ట్రైలర్‌ను పరిశీలిస్తే, సినిమా పూర్తిగా భిన్నమైన కథాంశంతో, బలమైన విజువల్ ఎఫెక్ట్స్‌కు పెద్దపీట వేస్తూ రూపొందినట్లు స్పష్టమవుతోంది.ఉపేంద్ర తన ప్రత్యేక శైలికి తగ్గట్టుగా మరో ఛాలెంజింగ్, డిఫరెంట్ రోల్‌లో కనిపించనున్నాడని ట్రైలర్ సూచిస్తోంది. శివ రాజ్‌కుమార్ పాత్ర కూడా పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకునేలా ఉండగా, ముగ్గురు నటుల కలయిక సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, కథా నేపథ్యం కలిసి ట్రైలర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.'45' సినిమాను డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా కన్నడలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అదే సమయంలో తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు. ట్రైలర్‌కు వస్తున్న స్పందనను చూస్తే, '45' భారీ విజయాన్ని అందుకునే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి

# 'ఓజీ' బ్లాక్‌బస్టర్.. దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు బహుమతిగా ఇచ్చిన పవన్ కళ్యాణ్




హైదరాబాద్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూసిన బ్లాక్‌బస్టర్ విజయాన్ని 'ఓజీ' రూపంలో అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఘన విజయం సాధించడంతో అభిమానుల్లో సంబరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయంతో ఆనందం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్, చిత్ర దర్శకుడు సుజిత్‌కు ప్రత్యేక బహుమతిని అందించి అందరి మనసులను గెలుచుకున్నారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి గుర్తుగా దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల తయారీ సంస్థకు చెందిన రేంజ్ రోవర్ కారును పవన్ కళ్యాణ్ స్వయంగా గిఫ్ట్‌గా అందజేయడం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింఈ విషయాన్ని దర్శకుడు సుజిత్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. చిన్ననాటి నుంచీ పవన్ కళ్యాణ్ అభిమానిగా ఉన్న తనకు ఈ క్షణం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నాడు. తనకు లభించిన బహుమతుల్లో ఇది అత్యంత విలువైనదని, పవన్ కళ్యాణ్ నుంచి వచ్చిన ప్రేమ, ప్రోత్సాహం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పాడు. 'ఓజీ' విజయం కేవలం ఒక సినిమాకే కాకుండా, దర్శకుడు సుజిత్ కెరీర్‌లోనూ ఓ మైలురాయిగా నిలిచిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# గ్రాండ్ గా ముగించిన నయా స్టార్!

బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ ధురంధర్ విజయంతో గ్రాండ్ గా 2025ని ముగిస్తున్నాడు. ఇటీవల రిలీజ్ అయిన ఆ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే 500 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. రణవీర్ సింగ్ కెరీర్ లో తొలి 500 కోట్ల క్లబ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఇంత వరకూ రణవీర్ 500 కోట్ల క్లబ్ లో చేరలేదు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన %-%రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ చిత్రం 350 కోట్ల వసూళ్లను సాధించింది. అదే అతడి టాప్ గ్రాసర్. ఆ సినిమా 500 కోట్ల వసూళ్లను సాధిస్తుందని ప్రచారం జరిగింది కానీ సాధ్య పడలేదుఅంతకు ముందు నటించిన %-%సిర్కస్%-, జయేషాభాయ్ జోర్దార్‌లాంటి చిత్రాలు డిజాస్టర్లను నమోదు చేసాయి. ఇంకా ముందుకెళ్తే రణవీర్ కెరీర్ లో 100-150 -200 కోట్ల వసూళ్ల చిత్రాలు మాత్రమే కనిపిస్తాయి. ఆ రకంగా చూస్తే రణవీర్ సింగ్ కెరీర్ లో ధురంధం ఎంత పెద్ద హిట్లో? చెప్పొచ్చు. అంతే కాదు ఈ ఏడాది కాలంలో బాలీవుడ్ స్టార్స్ లో ఎవరూ ఇంత పెద్ద విజయాన్ని నమోదు చేయలేదు. సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ లాంటి స్టార్లు నటించిన చిత్రాలు రిలీజ్ అయ్యాయి గానీ...ఆశించిన ఫలితాలు సాధించలేదు. షారుక్ ఖాన్ నుంచి ఎలాంటి సినిమా రిలీజ్ అవ్వలేదఇంకొంత మంది స్టార్లు కథలు కుదరక నటించలేదు. హృతిక్ రోషన్ ఎంతో శ్రమించి %-%వార్ 2%-%ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు కానీ డిజాస్టర్ అయింది. అగ్ర హీరోల చిత్రాలకంటే మీడియం బడ్జెట్ హీరోలే మెరుగైన ఫలితాలు సాధించాయి. టైర్ వన్ స్టార్ల నుంచి రణవీర్ సింగ్ మాత్రమే బ్లాక్ బస్టర్ నమోదు చేయడంతో? బాలీవుడ్ కి ఊరటనిచ్చినట్లు అయింది. దీంతో రణవీర్ ధురంధర్‌పార్ట్ 2 రిలీజ్ విషయంలోనూ పెద్దగా గ్యాప్ తీసుకోలేదు. తొలి భాగానికి వచ్చిన రెస్పాన్స్ చూసి ధురంధర్ 2- మార్చి లో రిలీజ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారవాస్తవానికి ధురంధర్‌ముగింపులో రిలీజ్ తేదీ ప్రకటించలేదు. టు బీ కంటున్యూ అని మాత్రమే వెల్లడించారు. దీంతో పార్ట్ 2 షూటింగ్ పూర్తిచేసి రిలీజ్ చేయడానికి ఎలా లేదన్నా? ఏడాదిన్నర సమయం పడుతుంద నుకున్నారంతా. కానీ పార్ట్ 2 చిత్రీకరణ క్లైమాక్స్ లో ఉందని తాజా ప్రకటనతో తేలిపోయింది. షూటింగ్ పూర్తయినంత వరకూ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఎప్పటికప్పుడు ముగించుకుంటూ వస్తున్నారు.



# పెళ్లి వార్తలపై ఫైర్ అయిన మెహరీన్



నేను ఫలానా వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్టు వార్తలు రాస్తున్నారు. కానీ నేనెవరినీ పెళ్లి చేసుకోలేదు, ఫ్యూచర్ లో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయినప్పుడు ఆ విషయాన్ని స్వయంగా నేనే ప్రపంచానికి తెలియచేస్తా2016లో నాని హీరోగా వచ్చిన కృష్ణ గాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమయ్యారు పంజాబీ బ్యూటీ మెహరీన్. తక్కువ టైమ్ లోనే పలు సినిమాల్లో నటించిన మెహరీన్ ఆ తర్వాత ఎఫ్2లో వరుణ్ తేజ్ కు జోడీగా నటించి ఆ సినిమాలో హనీ ఈజ్ ది బెస్ట్ అనే డైలాగ్ తో ఆడియన్స్ ను ఆకట్టుకున్న మెహరీన్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారుగతంలో భవ్య బిష్ణోయ్ తో ఎంగేజ్‌మెంటఅయితే 2021 మార్చిలో హర్యానాకు చెందిన భవ్య బిష్ణోయ్ తో ఎంగేజ్‌మెంట్ జరిగింది. బీజేపీ తరపున అడంపూర్ అసెంబ్లీకి బిష్ణోయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ కొన్ని తెలియని కారణాల వల్ల వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ క్యాన్సిల్ అవడంతో పెళ్లి రద్దైంది. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ గత కొన్నాళ్లుగా మెహరీన్ పెళ్లి మరో వ్యక్తిని పెళ్లి చేసుకున్నారని వార్తలొస్తున్నాయిపరిచయమే లేని వ్యక్తితో పెళ్లి అని వార్తలఈ వార్తలపై తాజాగా మెహరీన్ స్పందిస్తూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తనకసలు పరిచయమే లేని వ్యక్తితో పెళ్లి జరిగిందని వార్తలు రాయడంపై ఆమె మండిపడుతూ, గత రెండేళ్లుగా ఇలాంటి విషయాలపై మౌనంగానే ఉన్నానని, కానీ ఇప్పుడు రెస్పాండ్ అవక తప్పడం లేదని చెప్తూ ఈ మేరకు మెహరీన్ తన సోషల్ మీడియాలో ఓ నోట్ ను రిలీజ్ చేశారునా పెళ్లి వార్త నేనే చెపానేను ఫలానా వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్టు వార్తలు రాస్తున్నారు. కానీ నేనెవరినీ పెళ్లి చేసుకోలేదు, ఫ్యూచర్ లో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయినప్పుడు ఆ విషయాన్ని స్వయంగా నేనే ప్రపంచానికి తెలియచేస్తా. దయ చేసి నా పెళ్లి గురించి ఎలాంటి ప్రచారాలు చేయొద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇక కెరీర్ విషయానికొస్తే ఎఫ్3 తర్వాత మెహరీన్ స్పార్క్ అనే తెలుగు సినిమా చేశారు. మధ్యలో ఓ వెబ్ సిరీస్ కోసం ఎక్కువ టైమ్ కేటాయించడం వల్లే కెరీర్లో గ్యాప్ వచ్చిందని, తాను కావాలని గ్యాప్ తీసుకోలేదని చెప్పిన మెహరీన్ ప్రస్తుతం కన్నడలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.




# పరాశక్తి డిజిటల్ డీల్.. సౌండ్ అదిరింది..?

జీ 5 తో పాటు నెట్ ఫ్లిక్స్ కూడా పరాశక్తి ఓటీటీ రైట్స్ కోసం పోటీ పడింది. నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాకు 45 కోట్లు డీల్ తో రాగా జీ 5 ఓటీటీ సంస్థ మరో 7 కోట్లు అదనంగా అంటే 52 కోట్లతో డీల్ సెట్ చేసుకుందికోలీవుడ్ లో వరుస సక్సెస్ లతో దూసుకెళ్తున్నాడు శివ కార్తికేయన్. వీజే గా మొదలు పెట్టిన అతని కెరీర్ హీరోగా మారి సూపర్ సక్సెస్ లతో స్టార్ క్రేజ్ తెచ్చుకున్నాడు. సినిమా సినిమాకు రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్న శివ కార్తికేయన్ అమరన్ సినిమాతో 300 కోట్ల కలెక్షన్స్ తో సత్తా చాటాడు. ఐతే రీసెంట్ గా మురుగదాస్ తో అతను చేసిన మదరాసి సినిమా వర్క్ అవుట్ కాలేదు. ప్రస్తుతం సుధ కొంగర డైరెక్షన్ లో పరాశక్తి సినిమా చేస్తున్నాడు శివ కార్తికేయన్వ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా..ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. పీరియాడికల్ కథతో వస్తున్న పరాశక్తి సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా నటిస్తున్నాడు. పరాశక్తి సినిమా నెక్స్ట్ సంక్రాంతికి రిలీజ్ లాక్ చేశారు. ఐతే ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ డీల్స్ మంచి డిమాండ్ ఏర్పడింది. రెండు బడా ఓటీటీ పరాశక్తి ఓటీటీ రైట్స్ కోసం పోటీ పడింది. నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాకు 45 కోట్లు డీల్ తో రాగా జీ 5 ఓటీటీ సంస్థ మరో 7 కోట్లు అదనంగా అంటే 52 కోట్లతో డీల్ సెట్ చేసుకుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com